తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
01 మార్చి 2026
పేజీలు : 8
Follow :

# ప్రజా ప్రభుత్వంలో పేదవారి సొంతింటి కల సాకారం

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల సాకారం అవుతుందని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని దామరచర్ల మండలం కొండ్రపోల్ , మాడ్గులపల్లి మండలం లో గంద్రవానిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత లబ్ధిదారులు నిర్మించుకున్న నూతన గృహాలను వారు ఎమ్మెల్సీ శంకరనాయక్ తో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి పేద వాడి సొంతింటి కల నెరవేరేలాగా ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించే లాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 మంజూరు చేయడం జరిగిందన్నారు మొదటి విడతలో మంజూరైన ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఏప్రిల్ నెలలో రెండో విడుత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇంటిని నిర్మించడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు, గ్రామ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**సూర్యాపేట(జనంసాక్షి):** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ వుల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఫరూఖ్, జానీ బాయ్, మన్సూర్, జహీర్, అబ్బాస్ బేగ్, గయాజ్, ఖలీల్, గుల్ రజ్, అబ్దుల్ మన్నన్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిది పేదల గూడు చెరిపే గడ్డపార పాలన

○బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు

○కొయ్యలగూడెంలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



**చౌటుప్పల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను గడ్డపారలా కూలగొడుతూ వారిని రోడ్డు మీద పడేస్తు న్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర నేత గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రామచంద్రరావు మాట్లాడుతూ గ్రామగ్రామాన యువత ఛత్రపతి శివాజీ విగ్రహాలను నెలకొల్పడం శుభపరిణామమని రామచంద్రరావు కొనియాడారు. హిందూ సమాజ రక్షణ కోసం, దేశం కోసం పోరాడిన మహనీయుడు శివాజీ అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన ఆయన ధైర్యాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. దేశం, ధర్మం కోసం ప్రతి యువకుడు పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను తొలగించడం దారుణమన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొదలైన ఈ పాపం, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పరాకాష్టకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చిన ప్రభుత్వం, ఇప్పుడు ఖమ్మంలో మంత్రుల భూములకు విలువ పెంచేందుకే పేదల గూడును చెరిపేస్తోందని ఆరోపించారు. మైనింగ్ మాఫియా కోసం శారదా పీఠాన్ని కూడా తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, దీనిని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. నిరాశ్రయులైన పేదలను పరామర్శించేందుకు రేపు తాము ఖమ్మం వెళ్తున్నట్లు ప్రకటించారు. బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఫోన్ పే యాప్ తో మోసాలు

## ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్




**గరిడేపల్లి, హుజూర్ నగర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** నకిలీ పేమెంట్ యాప్‌లతో వ్యాపారులను నిలువున ముంచుతున్న ఇద్దరు నిందితులను గరిడేపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 1.26 లక్షల నగదు, ఒక కారు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని జగ్గయ్యపేట కు చెందిన ముత్యాల గోపి కల్యాణ్ (25), సిద్ధాపురం కార్తీక్ (21) అనే యువకులు విలాసాలకు అలవాటు పడి మోసాలకు తెరలేపారు. ఫేక్ ఫోన్ పే యాప్ ను ఉపయోగించి దుకాణదారులకు డబ్బులు పంపినట్లు తప్పుడు స్క్రీన్ షాట్లు చూపిస్తూ సరుకులు దోచుకునేవారు. గరిడేపల్లి లో శ్రీ సాయి బాలాజీ కిరాణం షాపులో రూ. 25,000 విలువైన సరుకును నకిలీ పేమెంట్‌తో తీసుకెళ్లారు. పది రోజుల్లోనే మేళ్లచెరువు, మట్టంపల్లి, హుజూర్ నగర్, మిర్యాలగూడ, త్రిపురారం ప్రాంతాల్లో సుమారు రూ. 2,06,747 విలువైన సరుకులను ఇదే పద్ధతిలో కాజేశారు. దోచుకున్న సరుకును తక్కువ ధరకు ఇతరులకు విక్రయించి జల్సాలు చేసేవారు. పొనుగోడు ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నంబర్ ప్లేట్‌కు ప్లాస్టర్ వేసి ఉన్న కారులో వెళ్తున్న వీరిని అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వీరి అసలు రంగు బయటపడింది. కేసును ఛేదించిన పోలీస్ అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

# ప్రజల కష్టాలు పట్టవా

## గంద్రవాణిగూడెంలో రేషన్ షాపు కోసం నిరీక్షణ

○ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చొరవ తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

○వినతి పత్రం అందించిన సర్పంచ్ కావ్య శ్రీనివాస్

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని గంద్రవాణిగూడెం గ్రామ ప్రజల దశాబ్దాల కల రేషన్ షాపు తమ సొంత ఊరిలోనే రేషన్ సరుకులు పొందే హక్కును అధికారులు కాలరాస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 4లో





## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో
# మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

**భువనగిరి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇటీవల భువనగిరి మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ×తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ ని సంఘ నాయకులు శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మౌలిక వసతుల అభివృద్ధిపై చైర్మన్ దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ స్పందిస్తూ అన్ని వర్గాల అభివృద్ధే తమ లక్ష్యమని, ముదిరాజ్ సంఘం సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్పుల హరినాథ్, పెంట నర్సింహా, కుక్కదువు సోమయ్య, పచ్చల జగన్, ఇట్టబోయిన గోపాల్, ఎనబోయిన జహంగీర్, బిస్కొంట్ల సత్యనారాయణ, ఉడత భాస్కర్, విజయ్ కుమార్, ధర్మరాజు, నాగరాజు, పెంట నితీష్, శ్యామ్, పెంట మల్లేష్, బాలయ్య, బోయిని రాములు, పోతురాజు రవి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట

**ప్రతి ఒక్కరూ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి**
**మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
ప్రతి ఒక్కరూ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామంలోని బుడ్డోని తండాలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు. దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేసాని లింగారెడ్డి, కేతావత్ భీల్యానాయక్, నేనావత్ కిషన్ నాయక్, మాజీ ఎంపిటీసీ వెంకటేష్ నాయక్, మూడావత్ పాండు నాయక్, చందులాల్ నాయక్, సర్పంచులు తులసిరామ్ నాయక్, రామావత్ దీప్లాల్ నాయక్, రావుల సత్యనారాయణ, రావుల వెంకటయ్య, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రామన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
విద్యుత్ నూతన లైన్ ఏర్పాటు చేయడం కోసం రామన్నపేట మండలం తుమ్మలగూడెం సబ్ స్టేషన్ పరిధిలో గల భోగారం,సిరిపురం, తుమ్మలగూడం గ్రామాల 24 గంటలు సప్లై...అలాగే తుమ్మలగూడం,నిధానపల్లి, భోగారం వ్యవసాయ విద్యుత్ సప్లై లక్ష్మాపురం సబ్ స్టేషన్ పరిధిలో గల లక్ష్మాపురం శోభనాద్రిపురం, నీర్నెముల గ్రామాలలో సింగిల్ ఫేజ్ మరియు త్రీ ఫేజ్ వ్యవసాయ విద్యుత్ సప్లై ,రామన్నపేట టౌన్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు సింగిల్ ఫేజ్ మరియు త్రీ ఫేజ్ 01. వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుంది కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ శాఖ ఏఈ యం. కోటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.



## సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఎక్స్‌పోలు దోహదం చేస్తాయి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 28(జనం సాక్షి)**
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఎక్స్‌పోలు ఎంతగానో దోహదపడతాయని మండల విద్యాధికారి ఈ. గురువరావు అన్నారు.శనివారం పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ లో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎం.వెంకటరెడ్డి, హైస్కూల్ కోఆర్డినేటర్ ఏ.రఘువంశి, ప్రిన్సిపాల్ స్వేత బన్స్, దుర్గాప్రసాద్, కె.గోపి,పి. కామేశ్వరి,ప్రీతీ, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**వివిధ వేషధారణలో పలువురిని ఆకట్టుకున్న విద్యార్థులు**
**బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**



**దేవరకొండ,ఫిబ్రవరి 28(జనంసాక్షి)**
చిన్నతనం నుండి విద్యార్థులకు పాఠ్యాంశాలను బట్టీ పట్టించడం కాకుండా సామాజిక బాధ్యతలను నేర్పించాలని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే తమ పాఠశాల ముఖ్య ఉద్దేశమని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కిరిటి రెడ్డి తెలిపారు . శనివారం పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సందడి నెలకొంది.విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వేషధారణలలో విధులు నిర్వహించి పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు ఎద్దు మృతి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో శనివారం విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన గుండెబోయిన రామయ్య అనే రైతుకు చెందిన ఎద్దు మేత కోసం వెళ్లి తన వ్యవసాయ పొలానికి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడింది. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో ప్రమాదం జరిగింది. దీని విలువ సుమారు ఒక లక్ష పదివేలు ఉంటుందని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తనకు నష్టపరిహారం చెల్లించాలని రైతు వేడుకున్నాడు. అసలే పంటలు పండక నానా కష్టాలు పడి అప్పులు చేసి జీవనం కొనసాగిస్తుంటే ఒక ప్రక్క ప్రకృతి విపత్తులు మరొక ప్రక్క దోపిడీ దళారులు ఎంతో కొంత వచ్చిన సొమ్ముతో చావాలో బ్రతకాలో తెలియక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే ఎంతో అల్లారుముద్దుగా సాగు కోసం ఎద్దులను పోషించుకుంటుంటే ట్రాన్స్ ఫార్మర్ తగిలి ఎద్దు మృతి చెందడంతో రైతు అల్లాడిపోతున్నాడు. వెంటనే గ్రామంలోని ప్రజాప్రతినిధులు స్పందించి రైతును ఓదార్చారు. చనిపోయిన ఎద్దుకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం వచ్చే విధంగా ప్రయత్నిస్తామన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

**కోదాడ, ఫిబ్రవరి 28( జనంసాక్షి):**
సివి రామన్ పరిశోధన ఫలితాన్ని పురస్కరించుకొని నేషనల్ సైన్స్ డే గా శనివారం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈజీఎమ్ మురళీకృష్ణ, ఆర్ఐ దండా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈజీఎం మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ , వాటిపై దృష్టి సారించి అలాంటి వైజ్ఞానంతో అభివృద్ధి చెందుతూ మంచి విజయాలు సాధించాలని కోరారు. విద్యార్థులు సివి రామన్,అబ్దుల్ కలాం లాంటి మేధావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. నేడు ప్రపంచంలో మొత్తం సైన్స్ మీదనే ఆధారపడి నడుస్తుందని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపాల్ గోపాలస్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గంధ్రవానిగూడెం సమస్యలపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతి

## బొబ్బలి నరేష్ ఆధ్వర్యంలో విన్నపం

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి ):**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం గంధ్రవానిగూడెం గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ నాయకులు బొబ్బలి నరేష్ ఆధ్వర్యంలో శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొబ్బలి నరేష్ మాట్లాడుతూ గ్రామంలోని తేట్టకుంట బాట అధ్వానంగా మారడం వల్ల రైతులు, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు అదేవిధంగా, గ్రామానికి ఆనుకుని ఉన్న ఇటుక బట్టీల వల్ల వెలువడుతున్న కాలుష్యం గ్రామస్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆ బట్టీలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.గ్రామస్థుల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారు



తేట్టకుంట బాట పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిస్తానని, ఇటుక బట్టీల సమస్యను కూడా పరిశీలించి తగిన పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంధ్రవానిగూడెం గ్రామస్తులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం భారతీయ శాస్త్ర విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి నోబెల్ బహుమతి పొందిన గొప్ప శాస్త్రవేత్త భారతరత్న సర్ సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు అబ్బురపరిచే విధంగా వివిధ ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శనలో అందరినీ మెప్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కట్టా వెంకట్ రెడ్డి, కరస్పాండెంట్ కట్టా శిరీష రెడ్డి, ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి విద్యార్థుల నైపుణ్యాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



## తమ గ్రామ వాసి అయిన గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ను కలిసిన స్వంత గ్రామస్తులు

**తుంగతుర్తి ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**

తుంగతుర్తి మండల పరిధిలోని గానుగు బండ గ్రామానికి చెందిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని హైదరాబాద్ లోని లోక్ భవన్ లో శనివారం ఆ గ్రామానికి చెందినగ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పలువురు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం గవర్నర్కు గ్రామంలో గల పాత ఇంటి స్థలాన్ని గ్రామపంచాయతీకి ఇవ్వాలని, గ్రామంలో 50 లక్షల నిధులతో సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని, కర్విరాల నుండి గానుగు బండ, వెంపటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయుటతోపాటు గ్రామంలో 50 ఇల్లు మంజూరు చేయాలని, బీసీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకువచ్చారు, తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కర్ణాకర్, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, అశోక్ రెడ్డి, చిత్తరంజన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, గడ్డం శ్రీనివాసరెడ్డి,సుధాకరరెడ్డి, మాజీ సర్పంచ్ నల్లు రాంచంద్రారెడ్డి, వార్డు మెంబెర్ లు ఆశాలు, వెలిసాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య ,సింగల్ విండో డైరెక్టర్ కుశలవరెడ్డి, యనగందుల రాంచంద్రయ్య, పోలేపాక సోమయ్య, పోలేపాక రవి, పంజాల సతీష్, భూపతి సైదులు, పోలేపాక సతీష్, అబ్బగాని రవి, వై రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పెంచికల్ దిన్నె ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నేరేడుచర్ల( జనంసాక్షి) :** మండలంలో పెంచికల్ దిన్నె ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అలివేలు మాట్లాడుతూ. విద్యార్థులు, ఉపాధ్యాయులుగా తమ నైపుణ్యాన్ని చాటుకున్నారని చెప్పారు.విద్యార్థులకు చదువు పట్ల అవగాహన పెరుగుతుందనన్నారు.విద్యాశాఖ మంత్రిగా శ్రావ్య,జిల్లా కలెక్టర్ గా నిషి,డీఈవోగా నాజియా, డీఈవోగా మోక్షశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా సుదీక్ష లు తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కే.ఎల్లయ్య,శ్యాం ప్రసాద్, అరుణ, జ్యోతి, అనిత, నాగమ్మ,రేణుక, విద్యార్థుల, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే

**నేరేడుచర్ల (జనంసాక్షి )**

టైలర్స్ డే సందర్భంగా నేరేడుచర్ల మండలం చౌరస్తాలో ఎస్కే చాంద్ పాషా ఆధ్వర్యంలో టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎస్కే చాంద్ పాషా జెండాను ఆవిష్కరించి. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ నేరేడుచర్ల లో ఇందిరమ్మ ఇల్లు, 50 సంవత్సరాల నిండిన వాళ్ళకి పింఛన్లు నిరుపేదలైన టైలర్స్ కి కుట్టు మిషన్లు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం ఎస్కే చాంద పాషాను బత్తిని శీను లను,వర్కర్స్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్కే బషీర్ ,ఎస్ కే సైదులు, రాము, రాజేష్ ,ఎస్కే లతీపు, రెబ్బ సత్యనారాయణ ,నరేష్ , శ్రీనివాస్ ,చారి, బాలకృష్ణ ,ఎర్రమాద సైదులు, లక్ష్మయ్య ,అంజయ్య,రమేష్, మీరా,రఫీ ,వెంకన్న వెంకటేశ్వర్లు శ్రీను అనిత, పద్మ, లలిత, వెంకటయ్య, జోసెఫ్ లక్ష్మయ్య, బాల సైదా, ఆనంద్ చిట్టి బాబు, పాల్గొన్నారు.





## మండల టైలర్స్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్‌కు సన్మానం

**కల్లూరు ఫిబ్రవరి 28(జనంసాక్షి)**

కల్లూరు మండల టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28వ తేదీ టైలర్స్ డేను పురస్కరించుకొని కల్లూరు పట్టణంలో శనివారంర్యాలీ నిర్వహించారు. అనంతరం టైలర్స్ అంతా మున్సిపాలిటీ కార్యాలయం చేరుకొని తొలినాళ్లల్లో టైలర్ గా వృత్తి చేపట్టి తదుపరి రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన పాతకాలపు మిత్రుడు ధారావత్ మోహన్ ను మండలంలోనీ టైలర్స్ అంతా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ ద రావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరిని శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ మండలంలో దర్జీలుగా చేతి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న అందరికీ అండగా ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడంతోపాటు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టైలర్స్ నన్న నాగభూషణం, యాస రంగారావు, మర్రెల శ్రీను, సిహెచ్ నరసింహారావు, ఆర్ వెంకటేశ్వరరావు, బి కాంతారావు షఫీ వలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



**నూతనకల్ ఫిబ్రవరి 28( జనం సాక్షి)**

మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలు అలుగునూర్, పెదనెమిల పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఎమ్మెల్యేలు ఎంపీలుగా ప్రభుత్వ ఉన్నత అధికారులుగా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా విద్యార్థులు వారి వారి శాఖలలో వారు ప్రతిభను చూపడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాస నరేందర్ యాదవ్, ప్రధానోపాధ్యాయుడు ఉప్పు నాగయ్య, ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న, నాగేశ్వరరావు, శ్రీనివాస్, రేణుక, శోభ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

**వలిగొండ ,ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**

మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామ రైతు వేదికలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. రైతులకు కెమికల్ ఫ్రీ వ్యవసాయం ఏ విధంగా చేయాలి అనగా పురుగుమందులు,ఎరువులు, లేకుండా సహజ సిద్ధంగా దొరికే పశువుల పేడ, జీలుగ, జనము జీవామృతం, ఘన జీవామృతం ఉపయోగించి సేంద్రియ వ్యవసాయం ఏ విధంగా చేయాలో వివరించడం జరిగింది. వాటి యొక్క ఉపయోగాలు వలన భూసారం పెరగడమే కాకుండా నీటి కాలుష్యం వాతావరణ కాలుష్యం నివారించవచ్చు. అలాగే ఆరోగ్యం కూడా మెరుగుపరుచుకోవచ్చు అని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని అంజనీదేవి , ఏ ఈ ఓ మహేష్ , బద్దం భాగ్యమ్మ , గ్రామ రైతులు పాల్గొన్నారు .



# విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ



**కనగల్లు, ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**

కనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు జాతీయ సైన్స్డ స్వపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయుల గాపాత్రలు పోషించారు. జిల్లా కలెక్టర్ గా కే శ్రీదేవి, ఎమ్మెల్యేగా పి కీర్తన, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం శివాని, ఎంపీడీవో గా పి అక్షిత, మండల విద్యాధికారి గా ఎం వైష్ణవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కే మమత గ్రామ సర్పంచ్ గా ధనుష్, మండల వైద్యాధికారిగా రాయల వందన, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ గా సాయి వర్షిత లు వేషధారణ గావించి తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సృజన కుమారి, ఉపాధ్యాయులు ఆరూరి జానయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారత విజ్ఞాన దినోత్సవం చిన్నారుల ప్రతిభకు అభినందనలు

## సివి రామన్ పురస్కరించుకొని సైన్స్ ఎక్స్పో





**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** ఫిబ్రవరి 28 సందర్భంగా భారత మహా శాస్త్రవేత్త సి.వి. రామన్ భారత విజ్ఞాన దినోత్సవం సందర్భంగా రైజింగ్ కిడ్స్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా సైన్స్ ఎక్స్పో కార్యక్రమం నిర్వహించారు. ఈ సైన్స్ ఎక్స్పోలో 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు చదువుతున్న చిన్నారులు తమ తమ ప్రాజెక్ట్ వర్క్లను అత్యంత అద్భుతంగా, సృజనాత్మకంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. పిల్లల్లో ఉన్న శాస్త్రీయ ఆలోచనా శక్తి, సృజనాత్మకత మరియు విజ్ఞానంపై ఆసక్తి ఈ ప్రదర్శనల ద్వారా స్పష్టంగా తిలకించారు. పిల్లలల్లో ఇటువంటి స్ఫూర్తిదాయక మైన ప్రదర్శనలు పోటీలు నిర్వహించడం అభినందనీయం అని పలువురు ప్రముఖులు కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఈ స్కూల్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూ ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. చిన్నారుల విజ్ఞాన ప్రదర్శనలను పలువిధాల ప్రశంసిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిం చడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైజింగ్ కిడ్స్ కరెస్పాండెంట్ ప్రదీప్ కుమార్ 29వ వార్డు కౌన్సిలర్ ఉమా వెంకటేశ్వర్లు ఎదులపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, ప్రముఖ అడ్వకేట్ పొన్నేకంటి నరసింహారావు, రాకేష్ రెడ్డి, కొక్కు రాజు,ఏపూరి తరుణ్, సుంకర రమేష్, శివలింగం, గుజ్జర్లపూడి మోహన్ రావు, స్కూల్ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# ప్రజల కష్టాలు పట్టవా

శనివారం స్థానిక సర్పంచ్ బొబ్బలి కావ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేసి, తమ గోడును వెళ్లబోసుకున్నారు.

**మైళ్ల దూరం నడవాల్సిందేనా**

ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్నా, గంద్ర వాణిగూడెం ప్రజలకు మాత్రం కనీస రేషన్ సరు కులు అందడం గగనమైపోతోంది. సొంత గ్రామం లో షాపు లేకపోవడంతో, కిలోల కొద్దీ బియ్యం మోసుకుంటూ పక్క గ్రామాలకు వెళ్లడం వృద్ధులకు, మహిళలకు శాపంగా మారింది ఓట్లు వేయించు కోవడానికి వచ్చే నాయకులు, మా తిండి కష్టాలను ఎందుకు పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొబ్బలి కావ్య శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక మార్లు విన్నవించినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, గంద్రవాణిగూడెంకు వెంటనే రేషన్ షాపు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులందరినీ ఏకం చేసి ఆందోళన బాట పడతామని పరోక్షంగా హెచ్చరించారు ?ప్రజల ఆకలి తీర్చే రేషన్ షాపు విషయంలో ప్రభుత్వం ఇప్పటికైనా స్పందిస్తుందా లేక వినతి పత్రాలను చెత్తబుట్టలో వేస్తారా అన్నది వేచి చూడాలి అని వారు అన్నారు.

# నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల డౌ హిల్స్ స్కూల్ , కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య హై స్కూల్ నందు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్స్ వల్ల విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఆసక్తి పెరుగుతుంది అని అన్నారు. భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ రూపొందించిన రామన్ ఎఫెక్ట్స్ కనుగొన్న నాటి నుంచి ఫిబ్రవరి 28వ తేదీన సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రూపొందించిన నమూనాలను, పరిశోధనలను పరిశీలించి విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, ఆ పాఠశాల కరస్పాండెంట్లు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

## అంగరంగ వైభవంగా శివపాత్రుల కళ్యాణం













**మణుగూరు, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** వైవాహిక జీవితంలో సుఖసంతోషాలు కుటుంబ శ్రేయస్సు కోసం శివపార్వతుల శాంతి కళ్యాణం జరుపుకుంటారని శ్రీ శ్రీ శ్రీ పంచముఖ వేద గాయత్రి ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్త దయానిధి అక్కినేపల్లి వసంతాచార్యులు అన్నారు. శనివారం గాయత్రి ఆలయంలో అర్చకులు ప్రదీప్ శాస్త్రి వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారు ఎన్నో రూపాల్లో మనం దరికీ దర్శనమిస్తుంది లక్ష్మీదేవి సరస్వతిగా పార్వతి కనకదుర్గ గాయత్రి దేవిగా కొలుస్తాము. ఈ క్రమంలో వేద గాయత్రి ఆలయం 18వ వార్షికోత్సవ సందర్భంగా ఈ కళ్యాణం నిర్వహిస్తున్నామని తెలిపారు.

**ఈ కళ్యాణం ఎందుకు చేస్తారు?:**

శివ పార్వతుల శాంతి కళ్యాణం చేయడం వల్ల వైవాహిక జీవితంలో సుఖశాంతులు అన్యోన్యత కుటుంబ శ్రేయస్సు కోసం నిర్వహిస్తారు. వైరాగ్య స్వరూపమైన శివుడు (పురుషుడు) గృహస్థ ధర్మానికి ప్రతికైనా పార్వతి (పకృతి)ల కలయికల సూచిస్తుంది. ఈ కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు వివాహ సంబంధిత దోషాలు తొలుగుతాయి. వారి మధ్య ప్రేమానురాగాలు పెరుగుతాయి శివుడు మంగళకరమైన వాడు పార్వతి శక్తి స్వరూపిణి కావడం వల్ల కుటుంబంలో ఐశ్వర్యం శాంతిని తెస్తుంది. శివపార్వతుల కళ్యాణం చేసిన చూసినా దంపతులకు ఎంతో పుణ్యం కలుగుతుందని అన్నారు. కళ్యాణ అనంతరం తీర్థప్రసాదు లతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దయానిధి అక్కినేపల్లి వసంతాచార్యులు లీలావతి, మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్ లాస్య, దోసపాటి నాగేశ్వర రావు దంపతులు, పోలోజు శ్యామ్ మౌనిక, పోతుగంటి నాగార్జున సంధ్య , ప్రదీప్ శాస్త్రి శైలజ, శ్రీనివాసరావు సదాలక్ష్మి వెంకటే శ్వరరావు వసంత, వెంకన్న సుధా, శంకర్, వెంకటేశ్వర రావు దంపతులు, భక్తులు, మహిళలు పట్టణ ప్రముఖులు తదితరులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఔఓఔఈ) పథకంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు శనివారం ప్రత్యేక అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

**మృత్తిక ఆరోగ్య కార్డుల పంపిణీ:** భూసార పరిరక్షణలో భాగంగా రైతులకు సోయిల్ హెల్త్ కార్డ్ అందజేశారు. నేల స్వభావాన్ని బట్టి ఎరువుల వినియోగం ఉండాలని అధికారులు సూచించారు.

**శిక్షణ:** రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా సాగు చేయడం వల్ల కలిగే లాభాలను, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే పద్ధతులను రైతులకు వివరించారు.

**అధికారుల సందేశం:** అనంతరం కూసుమంచి డివిజన్ ఏడిఏ సతీష్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించడంలో ప్రకృతి వ్యవసాయం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తగూడెం మరియు చుట్టు పక్కల గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహా లను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త చైతన్య ఖమ్మం రూరల్ మండల వ్యవసాయ అధికారి ఉమా నగేష్ మరియు ఎం.వి. పాలెం ఏఈఓ ) పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగంలో పురోగతి సాధించాలి

## సంస్కృతి పాఠశాల డైరెక్టర్ కట్టా వెంకట్ రెడ్డి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** శాస్త్రీయ విజ్ఞానం మానవుడి జీవితంలో ఎన్నో మార్పులు తెచ్చింది. రాతి పనిముట్ల నుంచి కృత్రిమ మేధ వినియోగం వరకు సైన్స్ అనేక అద్భుతాలకు కారణమైంది. ప్రాచీన కాలం నుంచే మన దేశ విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందింది. ఎందరో శాస్త్రవేత్తలు తమ మార్గదర్శకత్వంలో భారతదేశంలో శాస్త్రీయ పురోగతికి కృషి చేశారు. విద్యార్థులు చదువుతో పాటు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ముందుకు సాగాలాని సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ కట్టా వెంకట్ రెడ్డి అన్నారు. భారతీయ శాస్త్ర విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి నోబెల్ బహుమతి పొందిన గొప్ప శాస్త్రవేత్త భారతరత్న సర్ సివి రామన్ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు అబ్బురపరిచే విధంగా వివిధ ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శనలో అందరినీ మెప్పించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ సర్ సివి రామన్ తన రామన్ ఎఫెక్ట్ తో భారత వైజ్ఞానిక రంగ కీర్తి పతాకాన్ని ప్రపంచ యవనికపై ఎగరవేసిన ఫిబ్రవరి 28 వ రోజు అని ఆయన ఆవిష్కరణకు గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. అనంతరం విద్యార్థుల నైపుణ్యాన్ని మెచ్చుకొని అభినందనలు తెలిపారు. అనంతరం శాస్త్రవేత్తలకు విద్యార్థులందరికీ నేషనల్ సైన్స్ డే శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కట్టా శిరీష రెడ్డి ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఇంజీనియస్-2026 వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి ) :**
స్థానిక శ్రీనగర్‌కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇంజీనియస్-2026 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. సునీల్‌కుమార్ జంగాల ఎంటరాలజిస్ట్, స్కూల్ డైరక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ ఇంజీనియస్-2026 లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.సునీల్‌కుమార్ జంగాల మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి నూతన ఆవిష్కరణలకు సిద్ధం కావాలని 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నామని 1930లో సర్.సి.వి.రామన్ భౌతికశాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు నోబెల్ బహుమతి పొందినారని తెలియజేశారు. ప్రతి విద్యార్థి అంకితభావం, కమశిక్షణ కలిగి ఓటమికి కుంగిపోకుండా విజయాలను సాధించాలంటూ విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్టులు వారి ఆలోచనలు






ప్రదర్శనకు మాత్రమే కాకుండా ఉపయోగంలోకి వచ్చేలాగా ప్రయత్నించాలని ఆకాంక్షించారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలకు గొప్ప వేదికను అందించిందని విద్యార్థులంతా శాస్త్రీయమైన విజ్ఞానాన్ని పొందుతూ బావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరుతూ ఇక్కడికి ఆహ్వానించి చిన్ననాటి జ్ఞాపకాలను, గ్లోబల్‌సైన్స్‌ను గుర్తుచేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ఆసియాలో మొదటి నోబెల్ అందుకున్న కాంతిపుంజం, ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న విజ్ఞాన కెరటం, భారతదేశ విజ్ఞాన యోధుడు సర్ సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన సందర్భంగా 1987 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే జరుపుకుంటున్నామంటూ, 2026 నేషనల్ సైన్స్ డే థీమ్‌గా ఈ సంవత్సరంగా "వికసిత భారత్ నిర్మాణంలో మహిళా శా స్త్రవేత్తలు" అనే థీమ్‌ను విద్యార్థులకు వివరించడం జరిగినది విజ్ఞాన శా స్త్రం సాంకేతికత మరియు ఆవిష్కరణలో విద్యార్థులు కీలకం కావాలని ఆకాంక్షించారు.

సైన్స్ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో కీలకమైనదని విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు ఆలోచింపజేస్తూ ప్రయోగాత్మకంగా రుజువుచేయుటకు స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రోత్సాహన్ని అందిస్తుందని తెలియజేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ ముఖ్యఅతిథికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ క్విజ్ మరియు సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను మరియు సర్టిఫికేట్స్‌లను అందించి వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్యాలయాలకే పరిమితం అవుతున్న ఏటీడీవోలు

○ ఏటీడీవో కార్యాలయాలను ఐడిఓసికి తరలించాలి

○ చర్యలు లేకుంటే ఉద్యమాలు చేస్తాం

○ పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గోకినేపల్లి మస్తాన్

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన అభివృద్ధి శాఖ ఏటీడీవో కార్యాలయాలను తక్షణమే ఖమ్మం కలెక్టరేట్ లోని జిల్లా అధికారి కార్యాలయం లోకి మార్చాలని పిడిఎస్యు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గోకినపల్లి మస్తాన్ డిమాండ్ చేశారు. పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గిరిజన అభివృద్ధి శాఖ జిల్లా అధికారి విజయలక్ష్మి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గిరిజన అభివృద్ధి శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు కలిపి మొత్తం 30 ఉన్నాయని తెలిపారు. వీటిని ఖమ్మం, వైరా డివిజన్లుగా విభజించినప్పటికీ, ఏటీడీవోలు హాస్టళ్లను సందర్శించకుండా కేవలం కార్యాలయాలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. ఖమ్మం నగరంలోని రేవతి సెంటర్‌లో ఉన్న ఎస్టీ బాలుర వసతి గృహంలోనే ఏటీడీవో కార్యాలయం కొనసాగుతుండటంతో అక్కడ స్టోర్ రూమ్, వార్డెన్ గది, ఏటీడీవో గది అన్నీ ఒకేచోట ఉండి, వసతి గృహ నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులు ఎలాంటి స్పందన చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటీడీవోలు సమయపాలన పాటించకుండా విధులకు హాజరు కాకపోవడం, హాస్టళ్లలో జరుగుతున్న సమస్యలపై పై అధికారులకు నివేదికలు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల సంక్షేమం దెబ్బతింటోందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, వైద్యం అందేలా జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా, విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయింపులు లేవని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేట్ శక్తులకు ప్రాధాన్యం ఇస్తూ, హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. మిస్ చార్జీలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అందుకే ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన అభివృద్ధి శాఖ ఏటీడీవో కార్యాలయాలను వెంటనే ఖమ్మం కలెక్టరేట్ కు మార్చాలని ప్రభుత్వాన్ని పిడిఎస్యు డిమాండ్ చేసింది. లేనిపక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.




## ఎస్వీయం లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం,(జనంసాక్షి ):** స్థానిక శ్రీనివాస నగర్ లోని ఎస్ వి యం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సార్ సి.వి.రామన్ గారు "రామన్ ఎఫెక్ట్ను" కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం" వికసిత్ భారత్ కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే ఇతివృత్తంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఓంశ్రీ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, జిజ్ఞాసను పెంపొందించడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సైన్స్ అనేది కేవలం పుస్తకాల్లో చదివే విషయం కాదని, అది నిత్య జీవితంలో ఒక భాగం అని ఉద్ఘాటించారు. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు,ప్రశ్నలు అడగడం కొత్త విషయాలను అన్వేషించడం ద్వారానే గొప్ప ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ, శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశం ప్రపంచానికి దిక్సూచిగా మారుతోందని, విద్యార్థులు చిన్నతనం నుంచే పరిశోధనాత్మక ఆలోచనలను అలవాటు చేసుకోవాలని కోరారు. డైరెక్టర్ శ్రీ కొండ శ్రీధర్ రావు మాట్లాడుతూ, భారతీయ విజ్ఞాన శాస్త్ర కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన నోబెల్ విజేత సర్ సివి రామన్ పరిశోధనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. డైరెక్టర్ ఉమా మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ పరిశోధనలను స్మరించుకుంటూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీసేందుకు పాఠశాల యాజమాన్యం గత వారం రోజులుగా వివిధ పోటీలను నిర్వహించిందనీ, అంతరిక్ష పరిశోధనలు మరియు కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు తయారుచేసిన "స్మార్ట్ సిటీ" ఆక్వా ఫోనిక్స్ - నీటి సంరక్షణ పద్ధతులు, మరియు కాలుష్య రహిత ఇంధనం వంటి నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని సరళమైన ప్రయోగాల ద్వారా తోటి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గత వారం రోజులుగా పాఠశాల నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్, ఇతర పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో మరియు ప్రశంస పత్రాలను అందజేశారు.ముఖ్యంగా ఆక్వా ఫోనిక్స్ నీటి సంరక్షణ పద్ధతులు, పర్యావరణ అనుకూల ఇంధన వనరులపై ప్రాజెక్టు చేసిన విద్యార్థుల బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.





## ఎస్బిఐ రాష్ట్ర ఔట్సోర్సింగ్ సదస్సుకు తరలి వెళ్లిన నాయకులు

**చంద్రుగొండ,ఫిబ్రవరి 28( జనంసాక్షి ):**
ఎస్బిఐ రాష్ట్ర ఔట్సోర్సింగ్ సదస్సుకు చంద్రుగొండ మండలం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి నాయకులు సిబ్బంది శనివారం హైదరాబాదుకు తరలి వెళ్లారు. అవుట్సోర్సింగ్ క్యాజువల్ టెంపరరీ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని ఎస్బిఐ నేరుగా వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ సిఐటియు జనరల్ సెక్రెటరీ మధు డిమాండ్ చేశారు. నెలకు 26 వేల వేతనం గ్రాట్యూటీ, ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ రవికాంత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్బిఐ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు క్రాంతికుమార్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**మధిర, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
మధిర పట్టణంలో బంజారా కాలనీ నందు తండా పెద్దల ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు తండా పూజారి మధిర బాబ్లా ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు పాల్గొన్నారు.అనంతరం చైర్మన్ సామినేని సుజాత దంపతులు నూతన కౌన్సిలర్లు ముఖ్య అతిథులకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. వీటిలో ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం వంటివి ప్రధానమైనవి. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారు. దేశమంతా ఛిన్నా భిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారు. ఊరికి దూరంగా అడవిలో స్థిరమైన తండా వ్యవస్థను పటిష్ఠంగా నిర్మాణం చేశారని, మూఢనమ్మకాలు, హింస, మద్యపానం మొదలైన వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని ఆయన బంజారాలకు హితోపదేశం చేశారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్, కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరరావు, బెజ్జం రాజు, కృష్ణాపురం సర్పంచ్ భూక్య నాగ, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బాలు నాయక్ పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బాహటం వనజ, రంగస్థలం కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు పుతుంబాక కృష్ణ ప్రసాద్ , పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు సామినేని రామనాథం, మోదుగు బాబు, మైలవరపు చక్రి, కర్నాటి శీను,బంజారాల కుల పెద్దలు బాబుల నాయక్ కోటయ్య నాయక్ శ్రీను నాయక్ పాల్గొన్నారు.









## మూగ జీవుల సేవే - పరమాత్ముడి సేవ

### ○ మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత

**మధిర, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
మధిర పట్టణంలో 4వ వార్డ్ ఇల్లందు పాడు గ్రామం నందు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ గోపాల మిత్ర వారి ఆధ్వర్యంలో శనివారం పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినారు ఈ సందర్భంగా స్థానిక నూతన మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత మండల పశుసంవర్ధక శాఖ అభినందనలు తెలియజేస్తూ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ శ్రీమతి సామినేని సుజాత ప్రారంభించారు. ఈ శిబిరాన్ని మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఉమా కుమారి పశు వైద్య పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో ఎదకురాని, తిరిగి పోర్లే, పశు వులు ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి ఎద ఇంజక్షన్ చేసినారు దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించినారు.ఈ సందర్భంగా ఈ శిబిరాన్ని ఉద్దేశించి చైర్మన్ గారు మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న పశు వైద్య శిబిరాలను పాడిపోషకులు సద్వినియోగం చేసుకోవాలని నోరులేని జీవుల పట్ల సేవాభావం పెంపొందించుకొని పశుగణాభివృద్ధికి తోడ్పడాలని ఇదే పరమాత్ముడి సేవని తెలిపారు.ఈ శిబిరంలో సూపర్వైజర్ జావీద్, మండల పశు వైద్య సహాయ అధికారులు లక్ష్మణరావు, కిరణ్, కొండలరావు, గోపాల మిత్రులు సురేష్, వలరాజు, బోసు, మురళి, వెంకటకృష్ణ, మరియు గ్రామ పెద్దలు సూర్యదేవర శ్రీనివాసరావు గారు వంకాయలపాటి బోసు, బోడేపుడి గోపి, రైతులు పాల్గొన్నారు.




# కరాటే బ్రోచర్ ఆవిష్కరణ

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం పట్టణంలోని స్థానిక విద్యాసంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్లో రెండు రాష్ట్రాల కరాటే ఛాంపియన్షిప్ పోటీలకి సంబంధించి బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈ టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ వినోద్ మాట్లాడుతూ ఈ రెండు తెలుగు రాష్ట్రాల కరాటే ఛాంపియన్షిప్ వచ్చేనెల 15వ తారీకు బైపాస్ రోడ్ ఎంబి గార్డెన్స్ నందు జరుగుతుందని, దీనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ పాల్గొనబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలలోని కరాటే విద్యార్థులతో పాటు మిగిలిన పాఠశాల యొక్క విద్యార్థులు కూడా పాల్గొని విజేతగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అలాగే పాఠశాల కరాటే కోచ్ వీరన్న మరియు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్

**కల్లూరు ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మున్సిపాలిటీ పాలకవర్గంతో, వార్డు ఆఫీసర్లతో కలసిపర్యటిస్తూ వార్డు పరిధిలో గుర్తించిన పలు సమస్యల పరిష్కారాని కృషి చేస్తానని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ తెలిపారు.



శనివారం మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి 20వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ కాలువలు, అంతర్గత రహదారులు, స్మశాన వాటికలు తదితర వాటిని పరిశీలించి సిబ్బంది చేత పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాస శ్రీకాంత్, బొల్లం ఉపేందర్, బొడ్డు తిరుపతిరావు, బొల్లం శంకర్ ఇజ్జ గాని సత్యనారాయణ , తిరుపతిరావు, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**మధిర, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే సందర్భంగా నాగవరప్పాడు ఎంపీ ఎస్ ఎస్ స్కూల్ నందు శనివారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు పురం సంగారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రశ్నించటం, పరిశీలించటం, కొత్త విషయాలను తెలుసుకోవడం అలవాటు చేసుకోవాలి.శాస్త్రం మనకు ఆలోచిం చే శక్తినిస్తుంది, మూఢనమ్మకాలను తొలగించి సత్యాన్ని తెలుసుకోవడానికి శాస్త్రీయ దృక్పథం అవసరం ప్రకృతి ఎన్నో నూతన విషయాలను కనుగొనే విధంగా మానవుని కి దారి చూపిందన్నారు. ఈరోజు సైన్స్ దినోత్సవ సందర్భంగా మనం శాస్త్రాన్ని ప్రేమిద్దాం, పరిశోధనకు ప్రాధాన్యమిద్దాం . అనంతరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పలు రకాలైన సైన్స్ ప్రాజెక్ట్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రేగా సమక్షంలో బీఆర్ఎస్ లో చేరికలు

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మేజర్ పంచాయతీ సారపాక లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కొనకంచి శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ లోకి చేరికలు ఉన్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సారపాక సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన భూక్యా ప్రవీణ్ తో పాటు ఆయన అనుచరులు కాంగ్రెస్ స్వార్థ రాజకీయాలకు, ఇబ్బందులకు గురై కాంగ్రెస్ పార్టీపై విసుగు చెంది బీఆర్ఎస్ లోకి వస్తే ప్రజలకు మంచి చేస్తామనే ఉద్దేశ్యంతో పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు కొనకంచి తెలిపారు. ఉదయం 9 గంటలకు భాస్కర్ నగర్ కాలనీలో ఈ చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల, పట్టణ బాధ్యులు, అనుబంధ సంఘాలు ప్రతిఒక్కరూ పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ముస్లింల ఆర్థిక భద్రతకు జమాతే ఇస్లామీ హింద్ కృషి

**చంద్రుగొండ,ఫిబ్రవరి 28( జనంసాక్షి):**
ముస్లింల ఆర్థిక భద్రతకు జమాతే ఇస్లామీ హింద్ కట్టుబడి ఉందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఖాన్ తెలియజేశారు. శనివారం చంద్రుగొండ మండల శాఖ ఆధ్వర్యంలో జమాత్ ఇస్లామీ హింద్ మండల అధ్యక్షులు మొహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇస్లాం ధర్మంలో జకాత్ అనేది కేవలం దానం మాత్రమే కాదు సమాజంలో పేదరికం నిర్మించడానికి ఉద్దేశించిన ఒక నిర్బంధ సామాజిక బాధ్యత అని తెలిపారు. ఖురాన్ ప్రకారం జకాత్ డబ్బులు 8 వర్గాల వారికి మాత్రమే ఇవ్వాలని ముఖ్యంగా ఆర్థిక కష్టాల్లో ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. నిరుపేదలకు స్వయం ఉపాధి కూడా అందే విధంగా తగు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షబ్బీర్ హుస్సేన్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఎవరైతే ఎక్కువగా దానధర్మాలు చేస్తారో వారి సాఫల్యం పొందే వారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు షరీఫ్, మౌలాలి,మస్తాన్ సాహెబ్,అష్రాఫ్ హుస్సేన్, అన్వర్ హుస్సేన్, హసన్, మూర్తుజ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ ప్రగతికి సర్పంచ్ సంతోష్ యాదవ్ అడుగులు

**యరుగండ్లపల్లిలో గ్రామసభ**

**వేసవి నీటి ఎద్దడికి చెక్.. పైప్ లైన్ పనులు ప్రారంభం**

**గ్రామ సభలో అధికారులతో కలిసి ప్రణాళికలు సిద్ధం**

**సర్పంచ్ సంతోష్ యాదవ్**





**మర్రిగూడ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
పల్లె ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే, గ్రామం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, యరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. శనివారం మర్రిగూడ మండల పరిధిలోని, యరుగండ్లపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన, గ్రామసభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై, వివిధ శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.

**సమస్యల గుర్తింపు - తక్షణ పరిష్కార మార్గాలు**
గ్రామ సభలో ప్రధానంగా మూడు అంశాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించారు. మోరీల పూడికతీత, చెత్త సేకరణ బ్లీచింగ్ పౌడర్ చల్లడం, వంటి పనులను నిరంతరం పర్యవేక్షించాలని పంచాయతీ సిబ్బందిని ఆయన ఆదేశించారు. గ్రామంలో చీకటి లేకుండా ఉండేందుకు, పాడైపోయిన ఎల్ఈడి బల్బుల స్థానంలో, కొత్తవి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో, గ్రామస్థులకు నీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు. ?గ్రామసభ అనంతరం, నీటి ఎద్దడి తలెత్తకుండా నూతనంగా పైప్ లైన్ పనులకు, సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి చేరాలనే లక్ష్యంతో, సాంకేతిక లోపాలున్న చోట మరమ్మతులు చేపట్టి, కొత్త కనెక్షన్లు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరాలో ఎటువంటి అవాంతరాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంచాయతీ సెక్రటరీ శ్రవణ్ గ్రామ నిధుల వినియోగం, అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. గ్రామంలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను కూడా సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అభివృద్ధి అనేది కేవలం నిధులతోనే సాధ్యం కాదు, గ్రామస్థులందరి సహకారం ఉంటేనే యరుగండ్లపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోగలమని, ప్రతి సమస్యను తన ద్రుష్టికి తీసుకురావాలని సర్పంచ్ కోరారు. ఈ సభలో ఉప సర్పంచ్ కృష్ణమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు దాదె సుమలత, ముద్దం వెంకటయ్య, ఉప్పునూతల అబ్బయ్య, ఐతగోని జయమ్మ, వల్లంల యాదయ్య, గుడ్ల రజిత, అందుగుల శ్రీనివాస్, పల్లేటి వెంకటయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల వివోఏలు, సంఘం అధ్యక్షురాళ్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలునాగిని**



**నేరేడుచర్ల( జనంసాక్షి ):**
నేటి సమాజంలో విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండటం మంచిదని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు నాగిని అన్నారు. నేరేడుచర్ల మండలం చింతకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సైన్స్ డే సందర్భంగా శనివారం ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు వాటి నివారణ మానవ అక్రమ రవాణా విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత రక్తహీనత పోషకాహార లోపాలు పట్ల అవగాహన కల్పించారు. పాఠశాలలో జరిగిన సైన్స్ ప్రయోగశాల కాంపిటీషన్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతుల ను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడి పాల వెంకటరెడ్డి, మాట్లాడుతూ మానవ అభివృద్ధికి శాస్త్ర సంకేతాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు కొండయ్య, ఎరగాని రామానుజం, సీనియర్ ఉపాధ్యాయులు వీరారెడ్డి ,నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాపరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న 1995- 96 పూర్వ విద్యార్థులు



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**
పెన్ పహాడ్ గ్రామానికి చెందిన తోటి స్నేహితుడు దండ శ్రీనివాస్ రెడ్డి తండ్రి దండ ప్రతాపరెడ్డి గత వారం రోజు క్రితం గుండెపోటు మృతి చెందగా శనివారం ఆయన దశ దినకర్మకు 1995-96 పదవ తరగతి తోటి స్నేహితులు విచ్చేసి ప్రతాపరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు సంతాపం తెలిపిన వారిలో కట్టోజు హరీష్, వగ్గు సోమన్న, మద్దిమడుగు నరేందర్, పిడమర్తి నాగయ్య, పద్మ, నంబి సతీష్, ఒగ్గు రవి, మేదరి సోమయ్య, దాచేపల్లి శ్రీనివాస్, దాసరి రవి తదితరులు ఉన్నారు.

# అశాస్త్రీయ భావాలకు అడ్డుకట్ట వేయాలి

**శాస్త్రీయ విద్యా విధానం కోసం కృషి చేయాలి**

**జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ ముువ్వా రామారావు**











**భువనగిరి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
దశాబ్ద కాలంగా ఏది శాస్త్రీయమో, ఏది మూఢ నమ్మకమో తెలియక ప్రజలు అయోమయం లో పడుతున్నారని, పాలకులు అశాస్త్రీయ భావజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం( రామన్ ఎఫెక్ట్) సందర్భంగా భువనగిరి పట్టణంలోని నవ భారత్ డిగ్రీ కళాశాలలో జరిగిన సైన్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ హేతుబద్ధ, తార్కిక విద్యా విధానంతోనే విద్యార్థుల్లో శాస్త్రీయ భావజాలం పెరుగుతుందన్నారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 51 ఏ హెచ్ తో పాటు 15 ఏ కూడా శాస్త్రీయ, మానవీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. జవహర్ లాల్ నేహ్రూ కాలంలో ప్రారంభించిన ఐఐటీ, ఏఐఐఎంఎస్ లాంటి సాంకేతిక పరిజ్ఞానం అందించే సంస్థలు, నాగార్జున సాగర్ లాంటి నీటి పారుదల ప్రాజెక్టుల ఆలోచనలు ఇప్పటివరకు ఏ ప్రధాన మంత్రి కూడా ఆలోచించలేదని ఆయన అన్నారు. నవ భారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల కోసం ఒక వైపు ప్రయత్నం చేస్తూనే మరోవైపు మన బాధ్యతలను విస్మరించరాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో భారత రాజ్యాంగ పీఠిక ను విద్యార్థులతో కలిసి అతిథులు చదివారు. కొండల్ రెడ్డి చేసిన మేజిక్ లు, సుదర్శన్ పాడిన పాటలు విద్యార్థులను అలరించాయి. ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శులు కందుకూరి సుదర్శన్, జె. కొండల్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్, జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, సీనియర్ జర్నలిస్టు మెరుగు చెన్నయ్య, నవ భారత్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫూల్ చంద్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు అభినందనీయం: హెచ్ఎం శైలజ



**హాలియా,ఫిబ్రవరి 28 జనంసాక్షి :**
పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ మాలే అరుణా సత్య నారాయణ రెడ్డి తిథి భోజనం ఏర్పాటు చేయడం అభినంద˜నీయమని హెచ్ఎం శైలజ అన్నారు. శనివారం అనుముల మండలం పులిమామిడి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ హోదాలో చక్కగా పాత్రలు పోషించడం సంతోషదాయకమన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పాఠశాల విద్యార్థులకు ఈరోజు చికెన్ తో భోజనం ఏర్పాటు చేశామని నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వ సూచన మేరకు దాతలు ముందుకు రావాలన్నారు. పాఠశాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హెచ్ఎం గా సునంద, కలెక్టర్గా అనుశ్రీ, ఎమ్మెల్యేగా చంటి విద్యార్థులు పోషించగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ చారి, రవీంద్రాచారి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సంధ్య, ఉమారెడ్డి, వినోద తదితరులు పాల్గొన్నారు.

# అనుములలో ఉచిత మెగా వైద్య శిబిరం




**హాలియా, ఫిబ్రవరి 28 జనంసాక్షి:**
అనుముల గ్రామంలో నిత్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. హైదరాబాద్‌లోని ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న కుందూరు ఇషాన్వి రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది.కుందూరు జానారెడ్డి ఉపాధ్యాయునిగా సేవలందించిన, అలాగే కుందూరు రఘువీర్ రెడ్డి విద్యనభ్యసించిన అనుముల ప్రాథమిక పాఠశాలలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సొంత గ్రామంపై ఉన్న మమకారంతో కుందూరు ఇషాన్వి రెడ్డి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.అనుముల గ్రామంతో పాటు హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల నుంచి సుమారు 750 మంది ప్రజలు శిబిరానికి తరలివచ్చారు. మధుమేహం, రక్తపోటు, దంత సమస్యలు, కంటి సమస్యలు, మహిళల ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా నిర్వహించగా, అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, ఉప చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, నిత్య వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకుడు జి జి రాజు, ఇండస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా నాయకులు కా కునూరి నారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మార్కెట్ ఉప చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కౌన్సిలర్లు పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దేపావత్ ప్రసాద్ నాయక్, యడవల్లి మేరీ రంజిత్, నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, చిట్టిపోలు కరుణాసాగర్, బొంగురాల యేసు రాజు, మజ్హార్ మొయినుద్దీన్, పొదిల కృష్ణ, కుందుల మదన్ రెడ్డి (సర్పంచ్), బాబు దిన్, కున్ రెడ్డి కృష్ణారెడ్డి, తక్కలపల్లి సైదులు, గడ్డం రమణయ్య, అన్వర్ సింగారపు నగేష్, పోలె మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ జ్యోతి రమేష్‌కు సన్మానం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 28(జనంసాక్షి)**

మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ ను చౌటుప్పల్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం కలిశారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి, జిల్లా సలహాదారులు విశ్వనాథ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోర్పునూరి సాయిలు గౌడ్, సహాయ కార్యదర్శి రోషణగారి రాఘవేంద్ర గౌడ్, చింతల గణేష్, కందగట్ల కృష్ణ, దోర్నాల వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**నూతనకల్ ఫిబ్రవరి 28( జనం సాక్షి)**



మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శాస్త్రీయ విజ్ఞానం మానవుని జీవితంలో ఎన్నో మార్పులు తెచ్చింది రాతి పనిముట్ల నుండి నేటి కృత్రిమ మేధా వినియోగం వరకు సైన్స్ అనేక అద్భుతాలకు కారణమైంది ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ సంబంధిత ప్రయోగాత్మక పాటవాలను తయారు చేసి ప్రదర్శించి అలరించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ బహుమతి అందుకున్న కాంతిపుంజం, ప్రతిష్టాత్మక దేశ పౌర పురస్కారం భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం,ఒక మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికి వైద్యుడిగా మారిన వైజ్ఞానిక యోధుడు,ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తులలో సర్ సివి రామన్ అగ్రగన్యుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, ముగుళ్ల వెంకటనారాయణ, బిక్కి రామన్న, మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,ముగుళ్ల మధుసూదన్, సౌమ్య,ప్రియాంక, రాజేశ్వరి, నవ్య,సునీత,హేమలత,యాస్మిన్, ప్రియాంక, స్వప్న,పావని, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు సన్మానం

**అనుముల మండలం రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కోట్ల అశోక్**

**హ లియా ఫిబ్రవరి 28 జనంసాక్షి**

ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డిని. వైసు చైర్మన్ రాజా రమేష్ యాదవ్ ను శనివారం నాడు హలియా మున్సిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అనుముల మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కోట్ల అశోక్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చింత చంద్రారెడ్డిని, రాజా రమేష్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అనుముల మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.







## విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**సూర్యాపేట (జనంసాక్షి):**

విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ పో కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలు, ప్రదర్శనలను తిలకించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని అన్నారు.విద్యా ర్థుల్లో శాస్త్రీయ అభిరుచి, పరిశీలనాత్మక శక్తిని మెరుగు పర్చేలా సైన్స్ ఎగ్జిబిషన్లు ఉపకరిస్తాయన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగుల శ్రీనివాస్, స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ నాగ మల్లేశ్వరరావు, ఏజిఎం సుజిత, నాగేశ్వరరావు, యాదగిరి, ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్ ను కలిసిన తుంగతుర్తి మండల బిజెపి నాయకులు

**తుంగతుర్తి ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**



త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని శనివారం తుంగతుర్తి మండల బిజెపి నాయకులు కలిశారు, ఈ మేరకు హైదరాబాదులోని లోక్ భవన్ కార్యాలయంలో తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మరికంటి శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్ లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనేక సాంకేతిక అంశాలకు సంబంధించిన ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు. మానవ శరీర భాగాలు,అవి పని చేసే విధానాన్ని విద్యార్దులు ప్రదర్శించారు. వైజ్ఞానిక ప్రదర్శనలలో భాగంగా ప్రకృతిని, నీటిని ఎలా సంరక్షించుకోవాలి , గాలి కాలుష్యం కాకుండా ఎలా చూసుకోవాలి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనలను పాఠశాల ఏజీఎం రమేష్ రెడ్డి తిలకించి మాట్లాడారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డిజిఎం వెంకట రమణారెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేత, పుష్పలత, ఏఓ రహిముద్దిన్, శంకర్, ఏడీ నాగరాజు, వెంకన్న, రవీందర్, నజీర్,సతీష్,ఆనంద్, శ్రీనివాస్,విద్యార్థులు పాల్గొన్నారు.





## శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామంలోని బుడ్డోని తండాలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం వేద పండితుల మంత్రోచ్చరణలతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వారివెంట మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్, పంచాయతీ సెక్రెటరీ సరస్వతి, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, నీలా లక్ష్మయ్య, మారుపాకుల సురేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచులు పందుల వెంకటయ్య, పసునూరి యుగేందర్ రెడ్డి, రవి నాయక్, సేవా నాయక్, లాలు నాయక్, మంగ్యా నాయక్, మాజీ ఎంపిటీసీ వెంకటేష్ నాయక్, ముడావత్ పాండు నాయక్, చందులాల్ నాయక్, ఇస్లావత్ సురేష్ నాయక్, సిద్దు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుల్లో,భవిష్యత్తులో శాస్త్ర,సాంకేతిక రంగాల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయులు బట్టు మధు

**నేరేడుచర్ల( జనంసాక్షి) :**



జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఘనంగా నిర్వహించారు. తన ప్రయోగాల ద్వారా భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన శాస్త్రవేత్త "భారతరత్న" సర్ సి వి రామన్ కు నోబెల్ బహుమతి సాధించి పెట్టిన ప్రయోగం "రామన్ ఎఫెక్ట్"ను ప్రకటించిన రోజు "జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం"గా జరుపుకుంటారని, విద్యార్థులు శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు,ఆవిష్కరణలు చదువుతూ స్ఫూర్తి పొంది చదువుల్లో,భవిష్యత్తులో శాస్త్ర,సాంకేతిక రంగాల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు ఎం. సైదులు, ఎం మాధవి,ఎం. జానకి రాములు, ఆర్ శౌరి, విద్యార్థులకు క్విజ్,వ్యాస రచన ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు నరసింహారావు, అన్నపూర్ణ, జానయ్య, బికోజి, రామ్మూర్తి, హాస్రున్, ఎన్వి నాగమణి, యాదగిరి, నగేష్, సరస్వతి,వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనలు అలవర్చుకోవాలి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 28(జనం సాక్షి)**

చిన్నతనం నుంచే పరిశోధనాత్మక ఆలోచనలు అలవర్చుకుని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని మల్కాపురం గ్రామ సర్పంచ్ గీర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. పీఎంశ్రీ జెడ్పి పాఠశాలలో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను తిలకించారు. ప్రాజెక్ట్ పనితీరును అడిగి తెలుసుకుంటూ, విద్యార్థుల మేధస్సును అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి తనూజ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్‌డేలో సృజన్మాతకతచాటిన బ్రిలియంట్ విద్యార్థులు

## బిలియంట్స్‌లో ఘనంగా సైన్స్ డే





**కారేపల్లి,ఫిబ్రవరి28(జనంసాక్షి) :**
కారేపల్లి బ్రిలియంట్స్ స్కూల్‌లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు తన సృజనాత్మకతను చాటుతూ వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు. అగ్ని విస్ఫోటనం, వర్షపునీటి సంరక్షణ, సోలార్ ఎనర్జీ వినియోగం, మాగ్నెటిజం వంటి మోడల్స్ ఆకట్టుకోవటంతో పాటు అలోచింపచేశాయి. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ సైన్స్ మన దైన దిన జీవితంలో ఒక భాగమన్నారు. విద్యార్థులు ప్రశ్నించటం,సోధించటం, అలోచించటం తోనే విజ్ఞానం సమపార్జన సాధ్యమన్నారు. శాస్త్రీయ చైతన్యం తో సమాజంలో మూఢ విశ్వాసాలు తుదముట్టించవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వింజిమన్, షైనీ, ఇందిర, సరోజా, మౌనిక, ముంతాజ్, ఉమారాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**కస్తూర్బాలో సైన్స్‌డే**
కారేపల్లి కస్తూర్బా విద్యాలయంలో జాతీయ సైన్స్ డే సంధర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు మూఢనమ్మకాలు, సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల చేతులపై సైన్స్ సంబంధించిన చిత్రాలను మేహందిగా పెట్టుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.కవిత, జీ.విజయమమత, స్వాతి, అన్నపూర్ణ, షాహిన్ బేగం, విజయలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సి.వి.రామన్ అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలి

## త్రినిటీ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులతో ఆకట్టుకున్న విద్యార్థులు



**చౌటుప్పల్, ఫిబ్రవరి 28(జనంసాక్షి)**
రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణతో భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన సి.వి.రామన్ అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని మండల విద్యాధికారి గురువారావు,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు.పట్టణ కేంద్రంలోని త్రినిటీ విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులు, అంతరిక్ష నమూనాలు, తక్కువ ఖర్చుతో విదేశీ పంటలను మన పొలాల్లో పండించేలా ప్రకృతికి అనుకూలంగా మలుచుకోవడం, మొబైల్ యాప్ ద్వారా భూసార పరీక్షలు చేస్తూ.. ఏ సమయానికి ఏ పోషకాలు అవసరమో గుర్తించి వాటంతట అవే అందించే స్మార్ట్ ఫార్మింగ్ పరికరాలు,రోడ్ సేఫ్టీలో భాగంగా డ్రైవర్లు లేకుండానే గమ్యస్థానానికి చేర్చే వాహనాలు, హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించని వారిని గుర్తించి హెచ్చరించే ఏఐ పరికరాలు, రెండు రోబోలు ఫుట్‌బాల్ ఆడుకోవడం, చంద్రయాన్ వంటి అంతరిక్ష ప్రయోగ నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు చూపేలా పరిశోధనలు సాగించాలన్నారు.విద్యార్థులతో పోటీపడి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతి కతను పాఠశాల స్థాయిలోనే బోధించడం అభినందనీయమన్నారు. ఐఐటీ విద్యార్థులతో పోటీపడి స్కూల్ స్థాయిలోనే ఇలాంటి క్లిష్టమైన పరికరాలను తయారు చేయడం విశేషమన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.పాఠశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ డా.ఉజ్జిని మంజుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలిక్, సంధ్యారాణి, శ్రీవాణి, నీరజ, లక్ష్మీప్రియ, మౌనిక, ప్రత్యూష, ఏఐ బోధకురాలు నందిని, లక్ష్మణ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# బస్సు వేయకుంటే డిపో ముట్టడి తప్పదు సర్పంచుల హెచ్చరిక

## నల్గొండ కన్నెకల్ నిడమానూరు రూట్‌లో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిఎంకు వినతి: సర్పంచుల బృందం



**నల్గొండ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
నల్గొండ మండలం నుండి కన్నెకల్ మీదుగా నిడమానూరుకు వెళ్లే మార్గంలో తక్షణమే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి డిపో ముట్టడికి దిగుతామని పలు గ్రామాల సర్పంచుల బృందం హెచ్చరించింది. శనివారం నల్గొండ డిపో మేనేజర్ ని కలిసి, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై ఘాటుగా స్పందిస్తూ వినతి పత్రం సమర్పించారు.విద్యార్థులు, రోగుల పాట్లు పట్టవా ఈ సందర్భంగా కన్నెకల్ సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్ మాట్లాడుతూ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ రూట్‌లోని గ్రామ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని మండిపడ్డారు ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినా, అసలు మా గ్రామాలకు బస్సులే రాకపోతే ఆ పథకం ఎవరి కోసం అని నిలదీశారు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే వృద్ధులు ప్రైవేట్ వాహనాల్లో గొర్రెల మందల్లా ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వాహనాల దోపిడి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలు, ప్రైవేట్ వాహనదారులు ఇష్టానుసారంగా ఛార్జీలు వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు సర్నాల నాగరాజు యాదవ్, పెద్ది కృపాకర్,నాగరాజు,సరిత, కొత్త దశరద, తదితరులు పాల్గొన్నారు. వారంలోగా సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సర్పంచుల బృందం అధికారులను హెచ్చరించింది.

# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



**నూతనకల్ ఫిబ్రవరి 28 జనంసాక్షి**
మండల పరిధి లోని వెంకేపల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పౌర హక్కుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు సమాన హక్కులు పొందాలని, చట్టాలను గౌరవించాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ హసన్, సర్పంచ్ ఇమ్మడి జయకుమార్, ఉప సర్పంచ్ పాల్వాయి నాగయ్య, ఎస్సీ సంక్షేమ అధికారి రాజు, జీపీఓ సురేఖ, అనిల్, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, తునకనూరి సైదులు గౌడ్, గ్రామ పౌరులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**జనసేన ఆధ్వర్యంలో 500 మందికి ఉచిత వైద్య సేవలు ముఖ్య అతిథిగా సినీ హీరో తనీష్ అల్లాడి**

**నేరేడుచర్ల (జనంసాక్షి ):**
జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు అవసరమైన సహాయం ఎప్పుడైనా అందించేందుకు కట్టుబడి ఉన్నారని. ప్రజల ఆరోగ్యం,విద్య, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పార్టీ పనిచేస్తోందని హీరో తనీష్ అల్లాడి అన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ 14వ వార్డులో శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ హీరో తనీష్ అల్లాడి,14 వార్డు కౌన్సిలర్ ఆరూరీ విజయలక్ష్మి, సరికొప్పుల నాగేశ్వరరావుతో కలసి వైద్య వైద్య శిబిరాన్ని క్యాంపును ప్రారంభించారు.అనంతరం విలేకర్ల సమావేశంలో తనీష్ మాట్లాడుతూ, నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డు అభివృద్ధి పరంగా ఇతర వార్డులకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధానం ప్రశంస నీయమైనది అని, మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులు ఉన్నప్పటికీ, అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన వార్డు ముందంజలో ఉందని పేర్కొన్నారు.ప్రజలతో నేరుగా కలిసిమెలిసి వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా స్థానిక పాలనకు విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

**500 మందికి వైద్య పరీక్షలు - కంటి పరీక్షలకు విశేష స్పందన.**
ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో సుమారు 500 మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.సాధారణ వైద్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు కూడా నిర్వహించి, అవసరమైన వారికి వెంటనే కళ్లజోడులు అందజేశారు..

**వైద్యుల బృందం సేవలు**
క్యాంప్‌లో పలువురు నిపుణులైన వైద్యులు సేవలందించారు. డాక్టర్ మాధవ రెడ్డి షేర్లింగంపల్లి ఇంచార్జ్, కంటి వైద్య నిపుణులు,డాక్టర్ మణికంఠ గౌడ్ ఫిజిషియన్, మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్, డాక్టర్ కె. ప్రియాంక స్త్రీ రోగ నిపుణులు,డాక్టర్ శ్రీజ స్త్రీ వైద్య నిపుణులు,డాక్టర్ తిరుమల్ జనరల్ సర్జన్, పారామెడికల్ సిబ్బంది శాంతి, బాలరాజ్ రెడ్డి, వైద్యుల సమన్వయంతో శిబిరం సజావుగా సాగింది.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని వైద్యులు పేర్కొన్నారు. నేరేడుచర్ల 14 వ వార్డులో నిర్వహించిన ఈ మెగా హెల్త్ క్యాంప్ ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ఒక సానుకూల అడుగుగా నిలిచిందని.జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరావు , జన సైనికులు ,నాయకులు పాల్గొన్నారు.



# పాములపాడులో పౌర హక్కుల దినోత్సవం

**సామాజిక వివక్షపై అధికారుల ఆరా**

**తాసిల్దార్ సరోజ పావని, ఎస్సై వెంకటేశ్వర్లు**



**మాడుగులపల్లి,ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని (సివిల్ రైట్స్ డే) పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు గ్రామములోని అంబేద్కర్ మినీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాడుగులపల్లి మండల తహశీల్దార్, వారి సిబ్బంది వేములపల్లి మండల ఎస్సై వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులతో ముఖాముఖి చర్చించారు. గ్రామంలోని దళితులు ఎవరైనా సామాజిక వివక్షకు గురవుతున్నారా అని ఆరా తీశారు. ముఖ్యంగా గుడి, బడి, ఇతర సామాజిక మందిరాల్లోకి రావడానికి ఎవరైనా అడ్డుకుంటున్నారా లేదా అంటరానితనం వంటివి పాటిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల ప్రకారం అందరూ సమానమేనని, ఎక్కడైనా వివక్ష కనిపిస్తే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమాజంలో సోదర భావంతో మెలగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య,అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఏర్పుల సైదులు, మాజీ సర్పంచ్ చింతచర్ల జానయ్య, రెవెన్యూ పోలీస్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రమణశ్రీ గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానం పెరగాలి..



**కోదాడ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం మరియు వైజ్ఞానిక దృక్పథం పెరగాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం సైన్స్ డే సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండి, ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించాలని ఆమె సూచించారు. ప్రశ్నించే తత్వం అలవర్చుకున్నప్పుడే శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచుకుని, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కుంటూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆకాంక్షించారు. సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, కౌన్సిలర్ గుర్వావమ్మ సైదీ బాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.



# జయ పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. విభిన్న ఆలోచనలతో రకరకాల ప్రయోగాలు చేయడం అభినందనీ యమని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ఆలోచనలను సృజనాత్మకతతో విభిన్నంగా వ్యక్తపరచడానికి ఇలాంటి ప్రదర్శనలు దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గోవింద్‌తండా పాఠశాలకు మైక్ వితరణ

**కారేపల్లి,ఫిబ్రవరి28(జనంసాక్షి):** కారేపల్లి మండలం గోవింద్‌తండా ప్రభుత్వ పాఠశాలకు ఆదే గ్రామానికి చెందిన బర్మావత్ కోటేశ్వరరావు (కోటి) మైక్, మౌత్ స్పీకర్‌ను వితరణ చేశారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో దాత బర్మావత్ కోటేశ్వరరావు మైక్, మౌత్ స్పీకర్‌ను పాఠశాల హెచ్ఎం కే.రవి కి అందజేశారు. ఈసందర్భంగా దాతను హెచ్ఎం రవి అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. పాఠశాల ఉన్నతికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు దేవిక, గ్రామపెద్దలు పాల్తియా వీరన్న, పులిబుజ్జ జానయ్య, బర్మావత్ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# మాటిల్డా హై స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**దేవరకొండ,ఫిబ్రవరి 28(జనంసాక్షి)** దేవరకొండ పట్టణంలోని మెటిల్డా హై స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు బోధన చేశారు. ఈ సందర్భంగా ఒక్కరోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వేషధారణలు వేసుకొని తమదైన శైలిలో పాత్రలను పోషించారు. ప్రిన్సిపాల్ గా హుస్నా ఫిర్దౌస్ ,కలెక్టర్ గా మహేశ్వరి,ఆర్ డి ఓ గా సుమజశ్రీ,ఎడ్యుకేషన్ మినిస్టర్ లాస్య,ఎంఈఓగా అనూష, డీఈఓ గా సిరుని, సీఎంగా రాకేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్నాటి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే తమ పాఠశాల ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు,సమాజానికి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలాని కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తాజ్‌పూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వైభవంగా సైన్స్ ఫేర్ కార్యక్రమం









**భువనగిరి రూరల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వైభవంగా సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన పలు నమూనాలు, ప్రాజెక్టులు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఇంత పెద్ద స్థాయిలో సైన్స్ ఫేర్ నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టుల గురించి స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో వివరించడం చాలా సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా తత్వం పెరుగుతుందని తెలిపారు. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ గ్రామంలో నిర్వహించిన ఈ సైన్స్ ఫేర్ ఇప్పటివరకు ఏ ప్రైవేట్ పాఠశాలలో కూడా ఈ స్థాయిలో జరగలేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని, ఇక్కడి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడుతున్నాయని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకొని తమ పిల్లలను ఇక్కడే చదివించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో హాజరుకాకపోవడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. పిల్లల ప్రతిభను ప్రోత్సహించడానికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని కోరారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న విషయం ప్రస్తావిస్తూ, త్వరలోనే ఆ కొరతను తీర్చేందుకు సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన ఎటువంటి సహాయం కావాలన్నా ముందుండి సహకరిస్తామని, వారి విద్యాభివృద్ధికి పూర్తి స్థాయిలో అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేందర్ నాయక్, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మరపు లక్ష్మీ బాల్రాజ్, ఎస్.కె గాలిబియాకుబ్, ఎస్.కె హైమద్, వరిగంటి మానస నాగరాజు, గ్రామ ప్రజలు మరియు అగ్రికల్చర్ స్టూడెంట్ యాదాద్రి మెడికల్ కాలేజ్ డాక్టర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించిన ఈ సైన్స్ ఫేర్ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మునుగోడు సీపీఐలో ముసలం

◆ఎమ్మెల్సీ సొంత రాజకీయంపై భగ్గుమంటున్న క్యాడర్!
◆కమ్యూనిస్ట్ పార్టీ సిద్ధాంతాలకు తూట్లు...
◆నిజమైన కార్యకర్తలు దూరం.
◆తన సామాజిక వర్గానికి పెద్ద పీట..
◆దళితుడికి జరుగుతున్న అన్యాయం..

**మర్రిగూడ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
కమ్యూనిజానికి కంచుకోట, ఉద్యమాల పురిటిగడ్డ అయిన, మునుగోడు నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పార్టీ సిద్ధాంతాలను తుంగలో తొక్కి వ్యక్తిగత ఎజెండాతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్సీ తీరు ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. పార్టీ క్రమశిక్షణను గాలికొదిలేసి ప్రత్యర్థి పార్టీల నేతలతో చేతులు కలపడంపై సామాన్య కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
సిపిఐ పార్టీ నుండి ఎమ్మెల్సీగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి, ప్రవర్తనలో అనూహ్య మార్పులు వచ్చాయని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సీపీఐ పక్షాన ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, ఆయన వ్యవహారశైలి మాత్రం పార్టీ బలోపేతం కంటే, తన వ్యక్తిగత వర్గం తయారీకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది. మునుగోడులోని పలు మండలాలలో పార్టీ విధేయులను పక్కన పెట్టి, కేవలం తన కనుసన్నల్లో మెలిగే వారికే పెద్దపీట వేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.?

**కాంగ్రెస్ ఎమ్మెల్యేతో దోస్తీ..**
స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే పై కురిపిస్తున్న ప్రశంసల జల్లు, కమ్యూనిస్ట్ శ్రేణులను విస్మయానికి గురిచేస్తోంది. విపక్షంలో ఉండి పోరాడాల్సిన నాయకుడు, అధికార పార్టీ నేతకు భజన చేయడం, వెనుక పార్టీ మార్పు సంకేతాలు ఉన్నాయనే అనుమానాలు బలపడుతున్నాయి.?

**మర్రిగూడలో పార్టీకి లేని పెద్ద దిక్కు**
మర్రిగూడ మండలంలో గత కొంతకాలంగా, మండల సెక్రటరీ నియామకం జరగకపోవడం వెనుక, కుటిల రాజకీయం ఉందని కార్యకర్తలు మండిపడుతున్నారు. తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఆ పదవి కట్టబెట్టాలనే ఉద్దేశంతో, అర్హులైన దళిత నాయకులకు అన్యాయం చేస్తూ, కేవలం కన్వీనర్ వ్యవస్థతో కాలయాపన చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

**నేటికి దళితులకు అన్యాయమే**
పేదల పక్షాన, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడే కమ్యూనిస్ట్ పార్టీలో ఉంటూ, ఎమ్మెల్సీ తన సామాజిక వర్గానికే, ప్రాధాన్యత ఇస్తున్నారనే వార్త పార్టీ ప్రతిష్టను దిగజార్చుతోందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ముఖ్యంగా పార్టీ కోసం ఏండ్ల నుండి పనిచేస్తున్న దళిత నాయకులను, తొక్కిపెడుతూ తన వర్గాన్ని ప్రోత్సహించడంపై నిజమైన కామ్రేడ్లు జీర్ణించుకోలేకపోతున్నారు. దీనివల్ల నియోజకవర్గంలో పార్టీ కేడర్ ఖాళీ అయ్యే ప్రమాదం పొంచి ఉందనే చెప్పుకోవాలి?

**పదవి రాకముందు ఒకలా, పదవి వచ్చిన తర్వాత మరోలా**
కమ్యూనిస్ట్ ముసుగులో ఆయన చేస్తున్నది స్వార్థ రాజకీయమని, నిజమైన కార్యకర్తలకు గుర్తింపు లేని చోట మేము ఉండలేమని, పలువురు సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
త్వరలోనే కండువా మారుస్తారనే ప్రచారం, మునుగోడు రాజకీయాల్లో హీట్ పెంచుతోంది. ఇందుకోసం ఆయన ఇప్పటికే గ్రౌండ్ వర్క్ పూర్తి చేసుకున్నారని, తన వెంటే కొంతమంది అనుచరులను తీసుకెళ్లేలా, ప్లాన్ చేస్తున్నారని సమాచారం.? ఈ పరిణామాలపై రాష్ట్ర స్థాయి సీపీఐ హైకమాండ్‌కు ఫిర్యాదులు వెల్లనునట్లు సమాచారం..ఎర్రజెండా నీడన ఎదిగి, ఇప్పుడు ఆ జెండా సిద్ధాంతాలకే తూట్లు పొడుస్తున్న, వ్యవహారంపై పార్టీ అధిష్టానం ఎలాంటి విచారణ, చర్యలు తీసుకుంటుందో చూడాలి.? ఇప్పటికే ఆయన కంటి చూపులో వచ్చిన మార్పును గమనిస్తున్న అభిమానులు, కార్యకర్తలు.. ఎమ్మెల్సీ ని ఒక కంట కనిపెట్టాలి అంటూ సూచిస్తున్నారు.. మునుగోడులో సీపీఐ మనుగడ సాగించాలంటే, ఈ సొంత సామ్రాజ్య రాజకీయాలకు అడ్డుకట్ట వేయడం అనివార్యమని విశ్లేషకులు భావన..?



## తరగతి గదిలోనే భావి భారత శాస్త్రవేత్తలకు పునాదులు

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాహత్ ఖానం**

**క్రిష్ణవేణి స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం**



**రామన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
తరగతి గదుల్లోనే భావి భారత శాస్త్రవేత్తలకు పునాదులు వేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాహత్ ఖానం అన్నారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాహత్ ఖానం, గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో నిండుకున్న నేటి విజ్ఞానానికి భారతీయ విజ్ఞానమే మూలాధారం అని కొనియాడారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ అంశాలకు సంబంధించిన ప్రయోగాలను తిలకించి వాటిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోట్ రమేష్, పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, డైరెక్టర్ జెల్ల వెంకటేష్, సైన్స్ ఉపాధ్యాయులు మురళి, మల్లేష్, శ్రావణి, ఎస్ ఉమారాణి, ఏ. మమత, శ్వేత, ఉపాధ్యాయులు రషీద్, ఆలీం, బి. ఉమారాణి, మహాలక్ష్మి, కె లావణ్య, పునందాస్, కల్పన, వినోద, మాధవి, విజయలక్ష్మి, సంధ్య కరుణ, శైలజ, అనూష, ఫరియా, టి. లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బిన్ తిమ్మాపురం గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ని కుమార్ రెడ్డిని కోరిన సర్పంచ్ ఎడ్ల వెంకటరెడ్డి



**భువనగిరి రూరల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
భువనగిరి మండలం బి ఎన్ తిమ్మాపురం గ్రామ ప్రజా సమస్యలు భూ నిర్వాసితుల సమస్యలు ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని భవనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి గ్రామ సమస్యలను తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఎన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజా సమస్యలు ప్రతి ఒక్కటి దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించడం జరిగింది. త్వరలోనే భూ నిర్వాసితులకు అవార్డులకు సంబంధించిన బడ్జెట్ అందజేస్తామని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఆర్ఎన్ఆర్ కాలనీ యొక్క సమస్యలు కూడా ఒక్కొక్కటిగా పరిష్కరించే దిశగా పనులు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాశం శివానంద్, భువనగిరి మండల సర్పంచులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుక

**వివిధ హోదాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు**

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :**
మండల పరిధిలోని గూడెపుకుంట తండా గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ హోదాల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా భూక్య మోకేష్, ఎంపీడీవో గా సంజయ్, తహసిల్దారుగా భూక్య మీనాక్షి, ఎంఈఓ గా జరిపుల జయంతి, ప్రధానోపాధ్యాయులుగా ధీరవత్ భార్గవి, ఉపాధ్యాయులుగా భూక్య అభి వర్షిత, గుగులోతు ఐషు, గుగులోతు అనూష, భూక్య నిహారిక, గుగులోత్ యామిని ఒకరోజు పరిపాలనను కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల బోధన ఎలా ఉంటుందో స్వయా అనుభవం ద్వారా తెలుసుకుంటారని ప్రాథమిక తరగతుల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల మనసుల్లో చదువు మీద ఆసక్తి కలుగుతుందని తెలిపారు. ఈ స్వపరిపాల దినోత్సవం విద్యార్థులు తల్లిదండ్రుల్లో సంతోషాన్ని నింపిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పానుగోతు యాదగిరి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో పదో తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు

**ముఖ్య అతిథిగా రచయిత ప్రొఫెసర్ బైరెడ్డి కృష్ణారెడ్డి హాజరు**







**భువనగిరి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహం, తల్లిదండ్రుల ఆనందంతో ప్రత్యేక వాతావరణాన్ని సంతరించుకుంది.
పాఠశాల చైర్మన్, బీ స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ప్రముఖ రచయిత, ప్రొఫెసర్ బైరెడ్డి కృష్ణారెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముద్దం బాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ప్రొఫెసర్ బైరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షలను కష్టంతో కాదు, ఇష్టంతో రాయాలని సూచించారు. ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉంటే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.
విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తేవాలని ఆకాంక్షించారు.







పాఠశాల చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాల స్థాపననుంచి ప్రతి ఏడాది 100 శాతం ఫలితాలు సాధిస్తున్నామని, గత సంవత్సరం జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన ఘనత విజ్ఞాన్ విద్యార్థులదేనని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యకు కేరాఫ్‌గా విజ్ఞాన్ గ్రూప్ నిలుస్తుందని స్పష్టం చేశారు. పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు ఇది పునాది దశ అని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.
ఈ వేడుకలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, ప్రిన్సిపల్స్ అపర్ణ, స్వాతి, శ్రీ విద్య, ఉపాధ్యాయ బృందం, తల్లి దండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.
విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిర్వహించిన ఈ వీడ్కోలు కార్యక్రమం విద్యార్థుల జీవితంలో మధుర జ్ఞాపకంగా నిలిచింది.

# ప్రతి విద్యార్థి నిత్యజీవితంలో సైన్స్ లో రాణించాలి : ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి




**మిర్యాలగూడ జనంసాక్షి**
ప్రతి విద్యార్థి నిత్యజీవితంలో సైన్స్ లో రాణించాలని శిష్య స్కూల్ ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ చైతన్య నగర్ లో గల శిష్య స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిత్య జీవితంలో సైన్స్ లో రాణించాలని, జీవితంలో సైన్స్ చాలా ప్రాధాన్యత ఉంటుందన్నారు. భారతీయ శాస్త్రవేత్త సి.వి.రామన్ సైన్స్ విభాగంలో నలేని పరిశీలన చేసి భారతదేశానికి ప్రపంచంలోనే శోధన రంగంలో గుర్తింపును తీసుకొచ్చారని అన్నారు. ఈ సందర్భంగా స్కూల్లో విద్యార్థులు సుమారు వందమంది వంద రకాల ఎగ్జిబిట్ల ను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల క్రస్పాండెంట్ వెల్లి శిరీష, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా భగీరథ మ్యాన్ హోల్స్


పై కప్పులు లేకపోవడంతో నోళ్లు వెళ్లబేడుతున్న మ్యాన్ హోల్స్ వైనం దేవరకొండ పట్టణంలో మిషన్ భగీరథ వాటర్ సప్లై గెట్ వాల్ మ్యాన్ హోల్స్ మూతలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. మిషన్ భగీరథ పైపు లైనుతో పాటు పలు వీధుల్లో గెట్ వాల్ కొరకు మ్యాన్ హోల్స్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే మ్యాన్ హోల్స్ పై కప్పులు లేకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ మ్యాన్ హోల్స్ నోళ్లు వేళ్లబెడుతున్నాయి. పట్టణవాసులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తుండగా మ్యాన్ హోల్ లో పడి గాయలపలైన సందర్భాలు కూడా చాల ఉన్నాయి. మున్సిపాలిటీలోని 20 వార్డులలో మిషన్ భగీరథ పైప్ లైన్ వల్ల పాడైన రోడ్డు మరమ్మత్తుల కంటే 20 వార్డ్ లలో ఉన్నా మ్యాన్ హోల్స్ పై పైకప్పులు ఏర్పాటు చేయడం అత్యవసరమని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తీవ్ర ప్రమాదాలు సంభవించక ముందే తక్షణ చర్యలు చేపట్టి మ్యాన్ హోల్స్ పై పైకప్పులు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు..

జనంసాక్షి , దేవరకొండ

### ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ మెరిసిన

## ఆణిముత్యం సాన్వీ సాగర్

**ఆల్ ఇండియా 1393 వ ర్యాంక్**



**నల్లగొండ , ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల పట్టణ గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సంద పట్ల లక్ష్మణ్ సాగర్- ప్రేమలత ల కుమార్తె సందుపట్ల సాన్వి ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ 6వ తరగతి ఎంట్రన్స్ ఎగ్జామ్ 2026లో అద్భుత ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా 1393 వ ర్యాంకు సాధించి విశిష్ట విజయం సాధించింది. ప్రత్యేకంగా గణిత శాస్త్రంలో 150/150 పూర్తి మార్కులు సాధించడం ఆమె కృషి, ప్రతిభ, క్రమశిక్షణకు నిదర్శనం. ఈ ఘన విజయంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ సాన్వి కి శుభాకాంక్షలు తెలియజేశారు.




## నేటి ఆవిష్కర్తలే రేపటి శాస్త్రజ్ఞులు

సూర్యాపేట (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల జీఆర్ వివేకవాణి విద్యా మందిర్ హైస్కూల్ లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా సైన్స్ ఎక్స్ పో, సైన్స్, జీకే విశాలపై నిర్వహించిన క్విజ్ కాంపిటీషన్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇరిగేషన్ సిస్టమ్, మోటార్ రన్నింగ్ సిస్టమ్, హైడ్రాలిక్ వర్కింగ్ సిస్టమ్ వంటి విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ గుడిమళ్ల సంతోష్ శర్మ, గుడిమళ్ల స్వప్న మాట్లాడుతూ నేటి ఆవిష్కర్తలే రేపటి శాస్త్రజ్ఞులని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డు సమస్యల పరిష్కారానికి కమిషనర్‌కు వినతిపత్రం

**తక్షణ చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ విజ్ఞప్తి**

భువనగిరి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి)
భువనగిరి మున్సిపాలిటీ 28వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా ఆమె భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం గారిని మర్యాదపూర్వకంగా కలిసి వార్డులో తీవ్రంగా ఉన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా వీధుల్లో పెరిగిన వీధి కుక్కలు, కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అలాగే అసంపూర్తిగా ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయడం, దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మతులు, శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపు, పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వార్డు అభివృద్ధికి మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ ప్రాధాన్యమని కౌన్సిలర్ స్పష్టం చేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో యువ టీం కన్వీనర్ సూదగాని రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు పోత్నక్ సన్నీ, కొంగరి శ్రీ రాఘవ, లవణం ఇతిష్ తదితరులు పాల్గొన్నారు.





## కేజీబీవీలో విజ్ఞాన శాస్త్ర సదస్సు

**ప్రచురణలు, క్యాలెండర్ ఆవిష్కరణ**

**గుర్రంపోడు: ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి డి. విజయశ్రీ అధ్యక్షతన విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర సదస్సు నిర్వహించారు. మూఢనమ్మకాలను వీడాలి: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మండలి సభ్యుడు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సతీష్ కుమార్ ప్రసంగిస్తూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే పరిశీలనా శక్తిని, ప్రశ్నలు అడిగే తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో వేళ్లూనుకున్న మూఢనమ్మకాలను పారద్రోలడానికి విజ్ఞాన శాస్త్రం ఒక్కటే మార్గమని వారు స్పష్టం చేశారు. ప్రచురణల ఆవిష్కరణ: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ అధ్యాపకులు మధు మాట్లాడుతూ, నిత్య జీవితంలో విజ్ఞాన శాస్త్రం పోషిస్తున్న కీలక పాత్రను వివరించారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా జన విజ్ఞాన వేదిక ప్రచురణలను మరియు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటా

**ఎమ్మెల్సీ కోటిరెడ్డి**



**హాలియా, ఫిబ్రవరి 28 జనంసాక్షి:**
నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామంలో స్త్రీ, శిశు సంక్షేమ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యుడు ఎం.సి. కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ భవన పనులను గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి అండగా నిలుస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పెంపుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుమెటి వసుమతి నర్సింహా, ఉప సర్పంచ్ బుచ్చాల నాగార్జున, మాజీ పాక్స్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ బత్తిని రాధా నరేందర్, రైతు బంధు సమితి అధ్యక్షుడు మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వార్డు సభ్యులు నర్సింగ్ కృష్ణయ్య, నర్సింగ్ మమత మహేష్, బాసిపాక రూపవిజయ్, గ్రామ సీనియర్ నాయకులు నర్సింగ్ నర్సింహా, నర్సింగ్ రవి, నర్సింగ్ నరేష్, పాములూరి నర్సింహాచారి, బోల్లేపల్లి రామయ్య, బత్తిని లింగయ్య, బత్తిని నర్సింహా, బొడ్డు కృష్ణయ్య, నర్సింగ్ నారాయణ, ఎలిజాల నాగయ్య, ఎలిజాల వెంకటయ్య, బసిపాక నవీన్, నర్సింగ్ బక్కయ్య, వివోలు ఉప్పరి మొగలయ్య, పాతనబోయిన వెంకటేశ్వర్లు, నర్సింగ్ జానయ్య, ఎర్రి పోతుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి వారి శాంతి కళ్యాణం

**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని శ్రీవేదాంత భజన మందిరంలో సీతారామచంద్రస్వామి వారి శాంతి కళ్యాణ ఉత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ధరూరి సింగారా చార్యులు స్వామి అమ్మవార్లకు నూతన వస్త్రాలు అలంకరించి వేదమంత్రాల నడుమ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారి శాంతి కళ్యాణాన్ని నిర్వహించారు. వేదాంత భజన మందిరం కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కళ్యాణానికి హాజరైన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమ సుమన్, శీలా శంకర్, ధరూరి రాఘవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.